# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 13 ఆగస్టు 2025 | ■ 12 పేజీలు


## అజాగ్రత్తగా ఉంటే ఉపేక్షించం..



- ■ భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- ■ ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించాలి
- ■ ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణ పంపాలి..
- ■ ప్రధాన శాఖల అధికారులు, ఉద్యోగులకు సెలవులు రద్దు
- ■ పోలీస్ ఉన్నతాధికారులు గ్రౌండ్ స్థాయిలో ఉండాలి
- ■ కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

# అత్యవసర సేవలు అందేదెప్పుడు?



11

## పీహెచ్‌సీల అప్‌గ్రేడేషన్ ఎప్పుడో!

## ఇబ్బందుల్లో 'సరిహద్దు' ప్రజలు

■ ప్రభాత సమాచారం, ముధోల్



మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న ముధోల్ నియోజకవర్గంలో అత్యవసర వైద్యసేవలు అందించే స్థాయి ఆస్పత్రులు లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో ఒక మున్సిపాలిటీ, ఏడు మండలాలున్నాయి. భైంసాలో ఏరియాస్పత్రి ఉండగా, ముధోల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) ఉంది. ఇక బాసర ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్‌సీ)ను సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అయినప్పటికీ ఇందుకు అనుగుణంగా ఇప్పటివరకు సిబ్బందిని నియమించలేదు. తానూరు, కుభీర్, కుంటాల, లోకేశ్వరం మండలాల్లో పీహెచ్‌సీలే ఉండగా ఆయా మండలాల ప్రజ లకు వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. నియోజకవర్గంలో తండాలు అధికంగా ఉన్నాయి. అత్యధికంగా నిరుపేదలు ఉండే ఈ నియోజకవర్గంలో వైద్యం కోసం పక్కనే ఉన్న మహారాష్ట్రకు వెళ్లాల్సిన పరిస్థితులున్నాయి. తానూరు, ముధోల్, బాసర మండల వాసులు మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు, కుభీర్, భైంసా మండలవాసులు నాందేడ్‌కు, కుంటాల మండల వాసులు నిర్మల్, లోకేశ్వరం మండల వాసులు నిజామాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అప్‌గ్రేడ్ చేస్తే ఈ ఇబ్బందులు తప్పనున్నాయి.



12

## విద్యార్థుల సంక్షేమానికి..
# ప్రభుత్వం ప్రత్యేక కృషి

■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే బాలశక్తి..

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే ప్రభుత్వం బాలశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని బీర్నంది జెడ్పిహెచ్‌ఎస్‌లో బాలశక్తి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. హెల్త్ ఎంపవర్‌మెంట్‌లో భాగంగా బాలశక్తి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యాధికారులు, సిబ్బంది పరిశీలిస్తారన్నారు. విద్యార్థులకు ఆర్థిక పరమైన అవసరాల కోసం అందరికి ఖాతాలు అందజేయడంతో పాటు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.



## ఆరు వేలకు ఆశపడి
# అడ్డంగా చిక్కాడు

- ■ హడలెత్తిస్తున్న ఏసీబీ..
- ■ ఏసీబీకి పట్టుబడ్డ పీహెచ్‌సీ ఇన్‌చార్జి జూనియర్ అసిస్టెంట్
- ■ ఇటీవలే పట్టుబడిన మంచిర్యాల సర్వేయర్
- ■ మంచిర్యాల జిల్లాలో వరుస ఘటనలతో ఉద్యోగుల్లో గుబులు
- ■ అయినా మారని తీరు..



2



# ఉపాధి కల్పిస్తాం అటవీ భూములు వీడండి

- ■ అర్హులైన వారికి పోడు పట్టాలిస్తాం..
- ■ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- ■ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- ■ దమ్మన్నపేటలో డీఎఫ్‌వో, డీసీపీ, ఏసీపీలతో కలిసి సమావేశం..

ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్ట ప్రకారం 2005 కంటే ముందు నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారికి పట్టాలు అందించి ఉపాధి కల్పిస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం దండేపల్లి మండలం దమ్మన్నపేటలో గిరిజనుల సమస్యలపై జిల్లా అటవీశాఖ అధికారి ఆశిష్‌సింగ్, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాశ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# రేపటి నుండి రైట్ రైట్

- ■ కవ్వాల్‌లో భారీ వాహనాల రాకపోకలు
- ■ గురువారం తపాలాపూర్ చెక్‌పోస్టు వద్ద ప్రారంభించనున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు..

## సంస్కృతిని ప్రతిబింబించేలా
# పోలాల పండుగ

- ■ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ప్రొ॥జయధీర్ తిరుమల రావు
- ■ 23న అధికారికంగా పండుగ..





## చట్ట ప్రకారం గిరిజనుల సమస్యల
# శాశ్వత పరిష్కారానికి చర్యలు

- ఉపాధి కల్పిస్తాం అటవీ భూములు వీడండి
- అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు!
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గిరిజనుల సమస్యలపై జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి. ఎ.భాస్కర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుండి పోడు భూములు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించి జీవనాధారం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది గిరిజనులు ప్రస్తుత కాలంలో అటవీ భూమిని ఆక్రమించి పోడు వ్యవసాయ సాగు చేస్తూ పట్టాలు అడగడం జరుగుతుందని, షెడ్యూల్డ్ తెగలకు కల్పించిన హక్కుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, చేపట్టవలసిన చర్యలపై అటవీశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు అటవీ భూములలో వెదురు సాగు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, సాగుకు అవసరమైన మొక్కలు, కూలీల ఖర్చులు ప్రభుత్వం అందించి పంటను విక్రయించుకునేందుకు ఆయా సంస్థలతో ఒప్పందాలు చేయించి గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు మెలకువలు అందించి, కూలీల ఖర్చులు, మొక్కలు, సాగునీటిని అందించి పంట దిగుబడిని విక్రయించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని



తెలిపారు. జిల్లాలో 5 శాతం ఉద్యానవన పంటల సాగు జరుగుతుందని, జిల్లాలోని దేవునిపల్లి గ్రామంలో 150 హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజనులతో మల్బరీ సాగు చేయించడం జరుగుతుందని తెలిపారు. మల్బరీ సాగు సంవత్సరం నుండి సంవత్సరన్నర కాలంలో దిగుబడి వస్తుందని, గిరిజనులు సమన్వయంతో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని, పంట సాగులో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపామని అన్నారు. పంట ఉత్పత్తి విక్రయించుకునేందుకు గిరిజన కార్పొరేషన్ ద్వారా కనీస మద్దతు ధర నిర్ణయించడం జరుగుతుందని, గిరిజనుల కోసం గోదాం, శిక్షణ



కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కోటపల్లి, వేమనపల్లిలలో మల్బరీ సాగులో ఉత్పత్తి తో పాటు దారం తయారు చేసేందుకు గిరిజన రైతులకు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## బెల్లంపల్లిలో పోలీసుల తనిఖీలు

**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

ఈనెల 15న నిర్వహించడం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం బెల్లంపల్లి కాంటా చౌరస్తా, పాత బస్టాండ్, కన్నాల బస్తి ప్రాంతాలలో బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు నేతృత్వంలో పోలీసులు తనిఖీలను నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను వెంట ఉంచుకోవడంతో పాటు తలకు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పట్టణంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, చదువుపై ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మారం చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి సేవిస్తూ, కొనుగోలు చేస్తూ పట్టుబడ్డ వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. తనిఖీలలో ఎస్ఐలు రాకేష్, రామకృష్ణలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పొలాల పండుగకు ముమ్మర ఏర్పాట్లు







- జయదీర్ తిరుమలరావుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- సంస్కృతి ప్రతిబింబించేలా 'పొలాల' ఉత్సవాలు
- 23న ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు
- అధికారులకు కలెక్టర్ పలు సూచనలు..

**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో ఈ నెల 23న పొలాల పండుగ సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబధిత అధికారులు, గ్రామస్తులతో కలసి మంగళవారం పరిశీలించారు. జిల్లా యంత్రాంగం టూరిజం శాఖ, డిఆర్డిఓ డిపిఓ డిస్టిక్ అగ్రికల్చర్, డిస్టిక్ హార్టికల్చర్ శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. స్టేట్ టీమ్ (ఆద్యకళా)అధ్యక్షులు జయదీర్ తిరుమలరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వీరి సలహాలు ఇవ్వడం జరిగింది. పండుగకు సంబంధించి ఏర్పాటు చేసిన డేమో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రొఫెసర్ తిరుమల రావు తో కలసి తిలకించారు. స్థానిక అధికారులు, గ్రామస్తులతో ఏర్పాట్ల ప్రగతిపై సమీక్షించారు. పండుగ సందర్భంగా పర్యాటకులకు అందించబోయే సాంస్కృతిక కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య పరిస్థితులు మొదలైన అంశాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పొలాల పండుగ సంస్కృతి సంప్రదాయాలతో ఈ పండుగ ను ఘనంగా నిర్వహించు కుంటారని, "పొలాల పండుగ మన సంస్కృతిని, వ్యవసాయాన్ని ప్రతిబింబించే ప్రత్యేక కార్యక్రమం. ఈ వేడుక రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా అన్ని ఏర్పాట్లూ సమర్ధవంతంగా ఉండాలి" అని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, హస్తకళల ప్రదర్శనలు, తినుబండారాల స్టాళ్లు, జానపద నృత్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవలే మత్తడివాగులో పూడిక తీసిన తరువాత నీరు పుష్కలంగా వస్తున్నాయని, ఈ స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. 'పొలాల' పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీమ్ ప్రొఫెసర్ తిరుమల రావు, సంబధిత జిల్లా అధికారులు, టూరిజం అధికారి రవి, రవీం దర్, రమేష్, ప్రత్యేక అధికారి, ఎంఆర్ఓ లక్ష్మీ, ఎంపిడిఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బూడిదగడ్డ బస్తీలో వినాయక మండపం తొలగింపు

**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని 21వ వార్డు బూడిద బస్తీలో ఇటీవల నూతనంగా నిర్మించ తలపెట్టిన వినాయక మండపాన్ని మంగళవారం బెల్లంపల్లి తాసిల్దార్ కృష్ణ, బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. ఈ ప్రాంతంలో గణేష్, దుర్గామాత నవరాత్రుల కోసమని బస్తీ వాసులు మండపాన్ని ఏర్పాటు చేసుకున్న విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో హుటాహుటిన అక్కడి చేరుకొని కూల్చివేసే ప్రయత్నం చేశారు. కూల్చివేత ప్రయత్నాన్ని బస్తివాసులు అడ్డుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కొంతమేర మండపం చుట్టూ ఇటుకలతో నిర్మించిన గోడను కూచివేశారు. బస్తివాతసులు అడ్డుకున్నప్పటికీ రెవెన్యూ, పోలీసులు వినకుండా



వినాయక మండపం కోసం ఏర్పాటుచేసిన షెడ్డును కొంత భాగం కూల్చివేసి అక్కడ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని తొలగించడంలో వెనక్కి తగ్గారు. స్థానికులను వినాయక విగ్రహాన్ని తీసివేయాల్సిందిగా పోలీసులు కోరడంతో వారు అందుకు అంగీకరించలేదు.త

## విద్యార్థులకు అభినందనలు

**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రస్థాయి అండర్-13 బేస్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మంగళవారం నిర్మల్ గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. పాఠశాలకు చెందిన రాథోడ్ వైష్ణవి షేక్ గౌస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు సీఈఓ భరత్ కుమార్ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. విద్యార్థులను సన్మానం చేశారు. పాఠశాల పిఈటి విద్యార్థులు పాల్గొన్నారు.







## భారీ వర్షాల నేపథ్యంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- సహాయం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం
- అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర ప్రాంతాల నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ నివేదిక ప్రకారం రానున్న రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు తక్షణ సహాయం, సౌకర్యార్థం ప్రతి జిల్లాలో పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో వర్షాలు, వరదలు, ఘటనల వివరాలు ముందుగా కంట్రోల్ రూంకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ తీగలు, స్తంభాలు, వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సేవలు అందించే దిశగా అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రసవ తేదీకి సమీపంలో ఉన్న గర్భిణులను ఆసుపత్రులకు తరలించాలని, అవసరమైన మందులు, అంబులెన్స్ వాహనాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని, ప్రజల వైద్య అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో వరద నీటి ప్రవాహానికి రోడ్లు దెబ్బతినే ప్రాంతాలను గుర్తించి వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా సూచికలు, ఇతర అప్రమత్తత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల అధికారులను సమన్వయం చేసుకొని వరద నీటి ఇన్, అవుట్లో, నీటి మట్టం సామర్థ్యం వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో వరద కారణంగా పశువులు మృతి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల నిర్వ హణ శాఖ ఆధ్వర్యంలో బృంద సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలు, ఆర్మీ, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో ఎయిర్ లిఫ్టింగ్కు సిద్ధంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అవాస్తవాలతో ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా సమాచార, పౌరసంబంధాల శాఖ ఎప్పటికప్పుడు ప్రజలకు వాస్తవాలు వెలువరించి ప్రజలకు భరోసా కల్పించాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనం తరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజల సౌకర్యార్థం, తక్షణ సహాయం కొరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్లో విద్యుత్, నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుండి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజ స్వ మండల అధికారి శ్రీనివాస్ రావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి





**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఇందిర ప్రియదర్శిని మైదానంలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యువతకు ఎయిడ్స్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో అక్టోబర్ 31 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగానే ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అవగాహన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకుని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల పట్ల విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మెడికల్ సిబ్బంది సైతం పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హాట్ స్పాట్స్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, లో లెవెల్ వంతెనల వద్ద నీటి ప్రవాహం ఉన్న సమయంలో అటుగా వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ.... జిల్లాలో ప్రస్తుతం 0.3 శాతం ఎయిడ్స్ పాజిటివ్ కేసులు ఉన్నాయని, గతంతో పోలిస్తే కేసుల సంఖ్య తగ్గిందన్నారు. వ్యాధి నివారణ చర్యలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. వ్యాధి సంక్రమించిన వారు ఆత్మ స్థైర్యం కోల్పోకుండా క్రమం తప్పకుండా మాత్రలు తీసుకుంటూ వ్యాయామం చేయాలని సూచించారు. అనైతిక లైంగిక చర్యల వల్ల వ్యాధి సోకుతుందని, రక్తం ట్రాన్స్ఫర్ చేసే సమయంలోనూ పూర్తి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సహా చట్టం దరఖాస్తులను
# వెంటనే పరిష్కరించాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రేపు(బుధవారం) జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో శాఖల వారీగా ఇప్పటివరకు నమోదైన దరఖాస్తులు, వాటి పరిష్కారం, పెండింగ్ కేసులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలన్నారు. అన్ని శాఖల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ తప్పనిసరిగా ఉండాలని, 4(1) బి రిజిస్టర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రేపు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై కమిషన్ బృందం విచారణ చేపడుతుందని తెలిపారు. జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో శాఖల వారీగా సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో పరిష్కరించిన, పరిష్కరించాల్సిన వాటి వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**ముథోల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

అర్హులైన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ముథోల్ మండల వ్యవసాయ అధికారి రచన తెలిపారు. మండలంలోని జూన్ 5 వ తెది వరకు భూబారతిలో భూమి ఉన్న రైతులు రైతు బీమా కు అర్హులని పేర్కొన్నారు. రైతు తన ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు,రైతు భూమి పాస్ పుస్తకం జీరాక్స్ లతో స్వయంగా రైతు వచ్చి ఆయా రైతు వైదిక లో ఎఇఓ లకు రైతు బీమా దరఖాస్తులు ఇవ్వలని సూచించారు. ఈనెల 13వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.మీగితా వివరాల కోరకు ఎఇఓ లను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.త

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
# వేగవంతం చేయాలి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మంగళవారం తాంసి మండలం పొన్నారిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయి, ఇప్పటి వరకు ఎంతఖర్చు చేశారు? ఇసుక ఎక్కడి నుండి తెచ్చుకుంటున్నారు? ఇటుకలకు ఒక ట్రిప్‌కు ఎంతఖర్చు అవుతుంది, తదితర అంశాలపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఎంపీడీవో, పంచాయితి



సెక్రటరిలు ఇసుక ఎక్కడెక్కడ అవసరం ఉందో తెలుసుకొని, ఇసుక అందుబాటులో ఉన్న చోట వారికి కూపన్ ఇచ్చి పంపించాలని, ఇసుక ఉచితంగానే ఇస్తారని ట్రాన్స్పోర్ట్ చార్జీ లు మాత్రమే పెట్టుకోవాలని అన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తెలియజేయాలని అన్నారు. ఆన్ లైన్ నమోదును పరిశీలించి నెట్ వర్క్ ప్రాబ్లం సరిచేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో లక్ష్మీ, ఎంపీడీవో, లబ్దిదారులు తదితరులున్నారు.

## గదివ్యాంగులకు చేయుత

**ముథోల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌కు చెందిన దివ్యాంగులు సట్లోళ్ల లక్ష్మణ్, గొల్ల మల్లన్న, సొన్కాంబ్లే సంతోష్ కు తన వంతు సామాజిక బాధ్యతగా వాకర్లు- హ్యాండ్ స్టిక్ ను మంగళవారం స్థానికుడు గడ్డం సుభాష్ గ్రామ పెద్దల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన వంతు బాధ్యతగా సామాజిక సేవలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సమాజసేవలో పాల్గొనాలని కోరారు. ముందుకు వచ్చి దివ్యాంగులకు వాకర్లు, హ్యాండ్ స్టిక్ లను పంపిణీ చేసిన సుభాష్‌ను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీడీసీ అధ్యక్షుడు నారాయణ, గ్రామ పెద్దలు ఇదేపొల్లా లక్ష్మన్న, సంజు, తన్వీర్, పోశెట్టి, అశోక్, గంగాధర్, ప్రసాద్, ప్రవీణ్, నవీన్, ప్రసాద్ పాల్గొన్నారు.





## విద్యార్థుల ఆరోగ్యం పట్ల
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జన్నారం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, కవ్వాల్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో కలిసి సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల



సమయపాలన పాటించాలని, బడి వయసు గల పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రమశిక్షణతో
# చదివితేనే భవిష్యత్తు

### మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర

**జన్నారం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని జన్నారం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటుగా క్రమశిక్షణ ఎంతో అవసరమని, క్రమశిక్షణ లేని వారు దారం తెగిన గాలిపటంతో సమానమని అన్నారు. క్రమశిక్షణ కల్గిన వారు ఉన్నత శిఖరాలు అధిగమిస్తారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని, అదేవిదంగా మీ తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, యాజమాన్యానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుని మొదటి సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు రెండవ సంవత్సర విద్యార్థులు హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

**కాసిపేట, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలంలోని లంబాడీతండా (ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలతో పాటు కాసిపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని మంచిర్యాల డీఈవో యాదయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందించిన నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులపై హెచ్ఎంలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లంబాడీతండా(ఎస్) ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తక్కువ యూనిఫామ్స్ అందిన పాఠశాలలకు వెంటనే అందించాలని మండల



విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామిని యాదయ్య ఆదేశించారు. మద్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కస్తూర్బాలో సరుకుల నాణ్యతను ఉండాలని, భోజనం రుచికరంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన తపలు సూచనలు చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**తాండూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తాండూర్ సీఐ దేవయ్య వాహనదారులకు సూచించారు. మంగళవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను ఎస్సై కిరణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. అనంతరం జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు , వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధిత అధికారులకు సమాచారం అందించామన్నారు. జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే దాటాలని, పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు. ఫోర్ వీలర్స్ డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు, బ్లాక్ స్టిక్కర్, హెల్మెట్, రాంగ్ రూట్లో వస్తున్న వాహనాలకు జరిమానా విధించారు.



## ముధోల్ జటాశంకర
# ఆలయంలో చోరీ

### ఇటీవల తరచు ఆలయాల్లో వరుస చోరీలు
### ఓ పక్క పశువులు, మరో పక్క ఆలయాలు..
### పట్టపగలే చోరీకి పాల్పడ్డ దుండగులు

**ముధోల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో పట్టపగలే జటాశంకర ఆలయంలో గుర్తుతెలియని దొంగ హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ముధోల్ గ్రామ సమీపంలో గల జటాశంకర ఆలయంలో మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని దొంగ ఆలయంలో ఉన్న హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లాడు. ఈ విషయాన్ని ఆలయానికి వచ్చిన భక్తులు గమనించి ఆలయకమిటీ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తన సిబ్బందితో ఆలయానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్ ను పరిశీలించారు. ఈ ఫుటేజ్ లో దొంగ హుండీ తాళం పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్లు కనిపిస్తుంది. ఆలయ పరిసరాల్లో మరో ఇద్దరు గుర్తుతెలియని వారు ఆ సీసీ ఫుటేజ్‌లో కనిపించారు. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో ఆలయానికి శని, సోమవారం, అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. దీంతో హుండీలో కూడా డబ్బుతో పాటు విలువైన కానుకలు సమర్పిస్తారు. ఓక్క ప్రక్క ముధోల్‌లో పశువుల చోరీలతో రైతుల ఆందోళన చెందుతుంటే.. మరోపక్క మిట్ట మధ్యాహ్నం ఆలయంలో గుర్తుతెలియని దొంగ చోరికి పాల్పడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికి ముధోల్‌లో చోరీలు జరగటం గమనార్హం. ఈ ఘటనపై దొంగ ఆచూకీ కోసం గ్రామ ప్రధాన కూడళ్లలో ఉన్న సిసి పుటెజ్‌ను పరీశీలిస్తున్నమని ఎస్ఐ బిట్ల పెర్సిస్ తెలిపారు. నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

# యూరియా కోసం గంటల తరబడి బారులు తీరిన రైతులు

**తాండూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

దేశానికి వెన్నముకైన అన్నదాతల పరిస్థితి దైన్యంగా మారుతుంది. నారు వేసిన నాటి నుంచి పంట ఇంటి కొచ్చేంత వరకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రభు త్వాల వద్ద ముందుచూపు కొరవడడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంకా రైతుల వద్దకు ఎరువులు చేరడంలేదు. ప్రభుత్వం అరకొరగా పంపిస్తున్న యూరియా కోసం పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ చేతకానితనం వల్లే తిప్పలు తప్పడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం రైతులు



యూరియా కోసం ఆందోళనకు దిగారు. కార్యాలయానికి కేవలం 260 బస్తాలు వచ్చాయని సమాచారం అందడంతో తెల్లవారుజాము నుంచే పీఏసీఎస్ సొసైటీ వద్దకు పెద్ద సంఖ్యలో రైతులు వరుసకట్టారు. తీరా ఒక్కొక్కరికీ రెండు బస్తాల చొప్పున పంపిణీ చేయడంతో అసహనానికి గురై ఆందోళనకు దిగడంతో అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకొన్న పోలీసులు రైతులతో మాట్లాడి గొడవ సద్దుమణిగేలా చేశారు. వరుస క్రమంలో ఉన్న వారికే ఎరువులను పంపిణీ చేస్తామని చెప్పడంతో రైతులు ఎరువులకు సంబంధించిన చిట్టీలను తీసుకున్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం
# అప్రమత్తంగా ఉండాలి




- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- 24/7 యంత్రాంగం అందుబాటులో ఉండాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో సీఎం రేవంత్ రెడ్డి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం 18004251939
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** రానున్న నాలుగు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న సందర్భంగా భారీ వర్షాల పరిస్థితి పై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబధిత మంత్రులు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతేనే తప్పా సెలవులు ఇవ్వాలని, 24/7 సిబ్బంది అత్యవసర సేవలకు అందుబాటు లో ఉండాలన్నారు. మనుషులు, పశువులను కాపాడుకోవాలని, టాప్ నుండి బాటమ్ వరకు పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసరం అయితే హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవాలని నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపు గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఓవర్ ఫ్లో బ్రిడ్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి, పోలీస్ సిబ్బందిని నియమించాలని, భారికెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి మొబైల్ ట్రాన్స్ఫార్మర్‌లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలన్నారు. క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలని సూచించారు. పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలన్నారు. సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలన్నారు. రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ 18004251939 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** భారీ వర్ష సూచన నేపథ్యంలో రానున్న మూడు రోజులు అదికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి మంగళవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాదికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న మూడు రోజులు అదికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలోట్ల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో ఎప్పటికపుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసుశాఖ అధికారులతో జూం మీటింగ్ ద్వారా సమీక్షించారు. రాబోయే 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్‌క లెక్టర్ శ్రద్ధశుక్ల, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ మనోజ్‌కు సన్మానం

**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌ను సిపిఐ నాయకులు సన్మానించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్‌గా మనోజ్ మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ కు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివేదించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌వీ నాయకుల అరెస్టు

**రామకృష్ణాపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** రామకృష్ణాపూర్ బీఆర్ఎస్‌వీ నాయకులను మంగళవారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ గాంధీ భవన్ ముట్టడి లాంటి నిరసన కార్యక్రమనికి వెళ్లకుండా బీఆర్ఎస్‌వీ నాయకులు లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, రాజేందర్, కురుమ దినేష్, కుమార్, శ్రీకాంత్‌లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేసి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్లు గడిచిన ఇప్పటివరకు ఉద్యోగల భర్తీ చేయకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగుల బతుకులతో ప్రభుత్వం అడుకుంటుందని ఆరోపించారు.




### డెంగ్యూ, మలేరియా
## వ్యాధుల నిర్మూలనకు కృషి

**కుభీర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** వర్షాకాలం పూర్తయ్యేంతవరకు మూడు నెలలపాటు గ్రామీణ ప్రాంత ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ అధికారి మోహన్ సింగ్ తెలిపారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం గొడ్సరా, పాంగ్రా, కుప్టి తదితర గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. పలు గ్రామాల్లో ఇంటి ఎదుట నిలిచి ఉన్న నీటిని, టైర్లు, కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగింప చేశారు. సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ దోమల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వర్షాకాలంలో వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి కాల్వలను , ప్రధాన వీధులను పరిశీలించారు. గ్రామంలో రోడ్ల వెంబడి నీరు నిలిచిన గుంతల్లో మొరం వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. సెక్రటరీ సాయి, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.



## రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం



**లక్షెట్టిపేట, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** బహుజన రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం చేకూరుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పని చేస్తున్నారని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ మహేష్ వర్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ లు మాట్లాడుతూ, ఈ రాష్ట్రములో బీసీల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బీసీల నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనారిటీలను కలుపుకొని బహుజన రాజ్యాధికారం సాధించుకోవడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు. దీనిలో భాగంగా మంచిర్యాలలో ఈనెల 20న ఏర్పాటు చేస్తున్నటువంటి సభకు ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ హరిశంకర్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సంగం సూర్యారావు, జానయ్య యాదవ్, బీసీ ఉద్యమకారుడు హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘం నాయకులు బీసీ ప్రజలు, మహిళలు, విద్యార్థులు అధిక పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఖానాపూర్‌లోనే నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

### భూమి సర్వే పూర్తి వివరాలు ఇవ్వండి
### ఖానాపూర్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల సాధన జేఏసీ



**ఖానాపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలోని 110 ఎకరాల స్థలంలో అధికారులు చేపట్టిన సర్వే పూర్తి వివరాలను తమకు ఇవ్వాలని ఇంటిగ్రేటెడ్ పాఠశాల సాధన జేఏసీ కమిటీ సభ్యులు మంగళవారం నిర్మల్ జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఖానాపూర్ పట్టణానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఖానాపూర్ 110 ఎకరాల స్థలంలో నిర్మించాలని దాని సాధన కోసం జేఏసీగా ఏర్పడిన నాయకులు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో అక్కడ నిర్మాణానికి రెవెన్యూ స్థలం లేదని ఇచ్చిన వివరాల ప్రకారం, పూర్తి స్థలం సర్వే కోసంపై అధికారుల ఆదేశాల మేరకు ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వే చేసిన వివరాలను తమకు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షులు సాగి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కాశవీని ప్రణయ్ కుమార్, ముఖ్య సలహాదారులు అంకం మహేందర్, సందుపట్ల శ్రావణ్, భూక్య రమేష్, గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.




# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

రాబోయే 3రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావు, పలువురు మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం, ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక వర్షాల వల్ల హఠాత్తుగా వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున పశుకాపరులకు జాగ్రత్తలు తెలియజేయాలని, ప్రమాదకర వంతెనల వద్ద వరదల సమయంలో ప్రజలు దాటకుండా పోలీసులు కాపలా ఉండాలని సీఎం ఆదేశించారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తాల్సిన పరిస్థితి వస్తే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో నిరంతరం అందుబాటులో ఉండి, సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తప్పక పాటించాలని, కాజ్‌వేలపై ప్రయాణం నిషేధించాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోతే వెంటనే స్పందించాలని, శిథిల భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. నదులు, వాగుల వద్దకు ఎవరూ వెళ్లకుండా చూడాలని, నీటి కలుషితం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శాఖ అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ప్రజలకు టామ్‌టామ్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో 24/7 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో 91005 77132 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలను కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, పాల్గొన్నారు.





# 'బీసీ కథన బేరి' వాయిదా.!

## వర్షాల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్..

**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..ఈనెల 14న కరీంనగర్‌లో భారతరాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించే.. బీసీ కథన బేరిని వాయిదా వేస్తున్నట్లుగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈనెల 14, 15, 16, మరియు 17 తేదీల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు ప్రభుత్వ వాతావరణ శాఖ చేసిన ముందస్తు చేసిన హెచ్చరికల మేరకు.. బీసీ కథన బేరి వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటంచారు. భేరీ ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, అభిమానులు విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

**జన్నారం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కో-కన్వీనర్ రేణిగుంట్ల సాగర్ అన్నారు. మంగళవారం జన్నారం మండలంలోని ఇంధన్‌పల్లి గ్రామంలో వీహెచ్‌పీఎస్ అధ్యక్షురాలు కాల్వ సుగుణ ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు ఒంటరి మహిళలు పెన్షన్లు రూ.4000 వికలాంగుల పెన్షన్లు రూ.6000 కండ నరాలతో బాధపడుతున్న వారి పెన్షన్ రూ.15000 పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికై 22న ఖానాపూర్ నియోజకవర్గం స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ హాజరవుతున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వికలాంగులు ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ముత్యం పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల సంక్షేమమే సంస్థ ధ్యేయం : సీఎండీ బలరాం నాయక్



**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు సత్వర వైద్య సేవల కోసం ఏర్పాటు సింగరేణి భవన్, ఆగస్టు 12, 2025 హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆసుపత్రిలో సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్క్‌ను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అలాగే కొత్తగా నిర్మించిన ఏసీ ఆసుపత్రి విభాగాన్ని కూడా వారు ప్రారంభించారు. సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఏదైనా అనారోగ్య సమస్యతో ఈ ఆసుపత్రిని సందర్శించినప్పుడు వెను వెంటనే పేరు నమోదు చేసుకొని సంబంధిత వైద్య నిపుణుల వద్దకు వైద్య సేవ ల కోసం పంపించడానికి, ఈ ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేశామనీ, దీనివల్ల ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సత్వరమే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ఆసుపత్రి యాజమాన్యం వారు వివరించారు. సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడంపై సంస్థ ఛైర్మన్ సంతోషం ప్రకటించారు. ఇక్కడికి రిఫర్ చేయబడిన ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్. మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ, సింగరేణి డిప్యూటీ సీఎంఓ బాలకోటయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వేజ్ పాల్గొన్నారు.




# కార్మిక నేత మహేంద్రకు నివాళి

**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా శాంతిఖనిలో మంగళవారం ఏఐటియుసి అగ్రనేత దివంగత కేవీల్ మహేంద్రకు కార్మికులు నివాళులర్పించారు. 18 వర్ధంతిని పురస్కరించుకొని గనిపై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడారు. కేవీల్ మహేంద్ర చేసిన త్యాగాలను వివరించారు. ఈ ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మంతెన రమేష్ అద్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శాంతిగని మైన్ పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, వర్క్ మైన ఇన్స్పెక్టర్లు రాజలింగ్, మిట్టపల్లి రమేష్, అశోక్, బొంకురి రామ్ చందర్ , దాడి రమేష్, భాస్కర్, శ్రీకాంత్, గణేష్, రాజేష్ , మైన్స్, సేఫ్టీ కమిటీ,టెంపుల్ కమిటీ సభ్యులు కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి రైల్వే స్టేషన్ వద్ద పోలీసుల తనిఖీలు

**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రైల్వే స్టేషన్, టీ జంక్షన్ వద్ద మంగళవారం ఎస్సై చిలుముల కిరణ్ కుమార్, పోలీసులు నిర్వహించారు. రానున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూసేందుకు ఆకస్మిక తనిఖీలను నిర్వహించినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



# సీఎంను కలిసిన ఆర్జీయూకేటి విద్యార్థి సంఘం నాయకులు

**ముథోల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫర్ సాలిడారిటీ (టీఎస్ఏఎస్) అధ్యక్షులు, త్రిబుల్ ఐటీ బాసర యునివర్సిటీ విద్యార్థులు కడారి ఆకాష్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాలిక్, కార్యదర్శి జి. యశ్వంత్ లతో కూడిన విద్యార్థి నేతల ప్రతినిధుల బృందం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. 16 ముఖ్యమైన అంశాలతో కూడిన వినతిపత్రం అందజేశామని వారు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు టీఎస్ఏఎస్ అధ్యక్షులు ఆకాష్ మాట్లాడుతూ.. మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటి) బాసర విద్యార్థులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. విద్యార్థి సమాజాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన ఆందోళనలు, సవాళ్లను ప్రతినిధుల బృందం సిఎం దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. ఈ సమావేశం బాసర విద్యార్థుల సంక్షేమం, హక్కుల కోసం వాదించడంలో టిఎస్ఏఎస్ యొక్క నిబద్ధ తను నొక్కి చెబుతుందని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీ యూనివర్సిటీలో డిఎస్పి రాజేష్ అరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రశ్నించిన విద్యార్థులను సస్పెండ్ చేస్తున్నారన్నారు. చాపతి, అన్నం, కర్రీస్ బాగా లేదని చెప్తే విద్యార్థులను టార్గెట్ చేయడమే కాకుండా యూనివర్సిటీ నుండి సస్పెండ్ చేస్తున్న వైనం నేలకొందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఎం స్పందించి వెంటనే డిఎస్పి రాజేష్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, గృహ జ్యోతి మహాలక్ష్మి, సౌర విద్యుత్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘాలకు చెల్లింపులు, గృహ జ్యోతి మహాలక్ష్మి, భూ భారతి, ఇసుక, గ్రావెల్ సమస్యలు, సౌర విద్యుత్ వ్యవస్థలు వంటి ముఖ్య అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. సంబంధిత శాఖలైన మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ, గ్యాస్ ఏజెన్సీలు, తహసీల్దార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరందరితో కలెక్టర్ సమస్యల పరిష్కార మార్గాలను చర్చించారు. సౌర విద్యుత్, ప్రభుత్వ భవనాలపై ఏర్పాట్లపై కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ భవనాలు, అలాగే ప్రభుత్వ విభాగాలకు చెందిన బహిరంగ స్థలాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఒక 1 కిలోవాట్ సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నియంత్రిత నీడ లేకుండా 100 చ.అ. పైకప్పు అవసరం, ఇది సగటున రోజుకు 4 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, ఒక్క వ్యవస్థ ఏర్పాటుకు ఖర్చు సుమారు రూ.50,000 నుండి రూ.60,000 వరకు ఉంటుంది. ఈ విధంగా ఏర్పాటు చేస్తే విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పై అన్ని మండలాల వారీగా రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీసి ఇందిరమ్మ కమిటి సభ్యులు, ఆయా శాఖల సిబ్బంది అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, స్రవంతి పాల్గొన్నారు.



## హమాలీలకు కూలి రేట్లు పెంచాలి

**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పనిచేస్తున్న హమాలీలకు కూలి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ ఆధ్వర్యంలో మంగళవారం అధికారులకు వినతిపత్రం అందించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న చార్జీల కంటే 6 రూపాయలు అదనంగా చెల్లించాలని ఇతర అలవెన్సును మంజూరు చేయాలని వారు పేర్కొన్నారు. నిర్మల్ మార్కెట్ కమిటీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందించారు. సంఘ నాయకులు ఎస్ఎన్‌రెడ్డి రాజు ఉన్నారు.

## బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



**జైపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

బంజారహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి గుడిని అక్రమంగా కూలగొట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్ర హిందూ సంఘాల పిలుపు మేరకు మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించే కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లనున్న మండల నాయకులను జైపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం జైపూర్ మండల అధ్యక్షులు పల్లికొండ వెంకటేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాము, ఛత్రపతి శివాజీ సేన అధ్యక్షులు అట్ల సుమన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వసతిగృహాల్లో పాత విధానమే కొనసాగించాలి



**కాగజ్‌నగర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం కాంట్రాక్టర్లు సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాకు వినతిపత్రం ఇచ్చారు. వసతిగృహాల నిర్వహణలో కొత్త సెంట్రలైజేషన్ విధానం వలన వందలాది కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పండ్లు, కూరగాయల సరఫరా కాంట్రాక్టు ఒక్కరికే ఇస్తే మధ్య తరగతి కాంట్రాక్టర్లు నష్టపోతారని తెలిపారు. పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఆసిఫాబాద్‌లో భారీ వర్షం

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో మంగళవారం కురిసిన వాన రైతుల ముఖాల్లో చిరునవ్వులు తెప్పించింది. వర్షం లేక పంటలు ఎండిపోతున్న రైతులకు ఇది కొత్త భరోసా ఇచ్చింది. పత్తి, వరి, మొక్కజొన్న పంటలకు మేలు చేకూరగా, ప్రయాణికులు, చిన్న వ్యాపారులకు మాత్రం కొంత ఇబ్బంది కలిగించింది. గత పది రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న తరుణంలో వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సాగు పనులు ముమ్మరం చేశారు.

## నానో ఎరువుల వాడకంపై అవగాహన



**బెజ్జూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని కుకూడ రైతు వేదికలో నానో యూరియాపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఏవో నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నానో యూరియా డిఏపి వాడటం వల్ల పంట దిగుబడి అధికంగా వస్తుందని రైతులకు సూచించారు. పర్యావరణానికి కాలుష్యం ఏర్పడకుండా ఉంటుందని తెలిపారు. భూమి సారవంతం పెరుగి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రైతులకు పలు సలహాలు సూచనలు తెలిపారు. నానో యూరియా డిఏపి వాడకంతో రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మారుతి, రైతులు పాల్గొన్నారు.

## బ్యాడ్జీలతో సింగరేణి వైద్యుల నిరసన

**బెల్లంపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి సింగరేణి వైద్యులు మంగళవారం ఆస్పత్రి ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్‌లకి పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పీఆర్పీ)నీ తక్షణమే యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైద్యులు ఆందోళన చేశారు. విధులకు హాజరైన వైద్యులు బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనకి దిగారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా యాజమాన్యం పీఆర్పీ చెల్లించలేదన్నారు. ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పీఆర్పీ చెల్లింపులో జాప్యం తగదన్నారు. వైద్యులు నాగరాణి, సందీప్, అలేఖ్య, పావని, మౌనిక, నరేష్ పాల్గొన్నారు.





## రిమ్స్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ ఐహెచ్‌ఎఫ్ఎంఎస్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల జులై నెల పెండింగ్ వేతనాన్ని, పీఎఫ్, ఈఎస్ఐని వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ అన్నారు. మంగళవారం కార్మికులతో కలిసి రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. రిమ్స్ ఐహెచ్‌ఎఫ్ఎంఎస్ కాంట్రాక్టర్ విషయంలో నెలకొన్న గందరగోళానికి కార్మికులు అయోమయానికి గురవుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## గ్రామ ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాలి

**రామకృష్ణాపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కోల్ బెల్ట్ ఏరియా ఓపెన్ కాస్ట్ సమీప గ్రామమైన అమరవాది, శేషపల్లి ప్రజలకు సింగరేణి ఉచిత వైద్య సేవలను అందించాలని 5 వార్డు మాజీ కౌన్సిలర్ జీలకర మహేష్ మంగళవారం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివై సిఎంఓ డా.ప్రసన్నకుమార్‌కు విజ్ఞప్తి చేస్తూ మెమరాండం అందించారు. గనుల తవ్వకాలు జరగడం వల్ల పర్యావరణ కాలుష్యంతో తమ గ్రామ ప్రజలకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని మహేష్ వైద్యాధికారికి వివరించారు. స్పందించిన సింగరేణి ఆసుపత్రి డివై సిఎంఓ డా.ప్రసన్నకుమార్ గ్రామల్లో వైద్యశిబిరం ఏర్పాటు ప్రజలకు మందులను పంపిణీ చేస్తామన్నారు.



## మాజీ మంత్రి వైఫల్యంతోనే పేదలకు దక్కని ఇండ్లు



**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకన్ రెడ్డి వైఫల్యంతోనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందలేదని బిజెపి నేతలు ఆరోపించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నేత ఇంద్రకరణ్ రెడ్డి చేపట్టిన ధర్నాపై బిజెపి నేతలు మండిపడ్డారు. అధికార పార్టీలో ఉండి ఇంద్రకరణ్ రెడ్డి ధర్నా చేయడం సిగ్గుచేటు అని దీన్ని బిజెపిపై రుద్దడం సరికాదన్నారు. డబుల్ బెడ్ రూమ్ సముదాయ భవనాలను సందర్శించి త్వరలో ఎమ్మెల్యే సహకారంతో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాధన అరవింద్ రమణారెడ్డి పార్టీ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# అర్హులకు రుణ సదుపాయం కల్పించాలి




## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని వ్యవసాయ, స్వయం సహాయక సంఘాలు ఇతర రంగాల అభివృద్ధిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజిఎం చేతన్ గోరేకర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావులతో కలిసి వివిధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి త్రైమాసిక కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం కల్పించి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. వ్యవసాయ రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రుణాలు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ప్రక్రియ పూర్తి చేసి నూతన రుణాలు అందించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణాలు అందించాలని, చిన్న చిన్న కారణాలతో దరఖాస్తులను తిరస్కరించకూడదని, అభ్యర్థులకు సమాచారం అందించి అవసరమైన పత్రాలను తీసుకొని రుణ మంజూరు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ రుణాలు అర్హులకు అందించాలని, రుణ మంజూరులో బ్యాంకులు జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాబార్డు డి. డి. ఎం. వీరభద్రుడు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజియన్ మేనేజర్ ప్రభుదాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సుమంత్ రెడ్డి, జిల్లా గిరిజనాభివద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సజీవన్, అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## రెండు రోజులు స్కూల్స్ బంద్

**ఆదిలాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ సర్కార్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది. ఆగస్టు 13, 14వ తేదీల్లో ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## కార్మికుల లాభాల వాటా ప్రకటించాలి

**మంచిర్యాల, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్పి-3, ఆర్కే-5 గనిలో 2024-25 లాభాలను వెంటనే ప్రకటించాలని, కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని గని మేనేజర్ కి కార్మికుల సమక్షంలో మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే 5 ఫిట్ సెక్రటరీ లక్ష్మణ్, ఎస్ ఆర్ పి 3 ఫిట్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు సాయిల్లా శ్రీనివాస్, మిడివెల్లి శ్రీనివాస్, బట్టు సురేందర్, బందు శ్రీనివాస్, ఇత్తినేని వెంకటేశ్, చీకట్ల సాగర్, విజయ్, రామ్ రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## 'వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



**నేరడిగొండ, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** వర్షాకాలం నేపథ్యంలో వివిధ వ్యాధులు, జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పవార్ రవీందర్ అన్నారు. మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినులకు పరీక్షలు చేశారు. మొత్తం 35 నమూనాలు స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డా.స్వప్న, రజిత, స్వర్ణలత, ఓంప్రకాష్, అమ్మిబాయి, సుజాత, రజిని తదితరులున్నారు.

## విద్యుత్తు సరఫరాకు కృషి చేస్తా



**ఉట్నూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** ఆదివాసీ రైతులకు విద్యుత్తు సరఫరా చేయడానికి కృషి చేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ తెలిపారు. మంగళవారం ఉట్నూరులో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సాత్నాల మండలం జాంని గ్రామానికి చెందిన 28 మంది రైతులకు విద్యుత్తు సరఫరాలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ బీపీఎం మృతి

**జన్నారం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలం మురిమడుగుకు చెందిన అసిస్టెంట్ పోస్టల్ బీపీఎం సయ్యద్ జలాలుద్దీన్ (58) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన ఏడాదికాలంగా కిడ్నీతో పాటు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు.

## ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల ధర్నా



**మంచిర్యాల, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మంచిర్యాల ఆర్టీసీ డిపో ఎదుట రిటైర్డ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రిటైర్డ్ కార్మికులు మాట్లాడుతూ వివిధ హోదాల్లో పనిచేసి విరమణ పొందిన తమకు కొన్నేళ్లుగా సంస్థ నుంచి రావాల్సిన పే ఫిక్సేషన్ ఏరియర్స్, టర్మినల్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సెటిల‌మెంట్ డబ్బులు రాలేదని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులకు వెంటనే గ్రాట్యుటీ, లీవుల డబ్బులు చెల్లించాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి, వారి కుటుంబ సభ్యులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, ఎస్ఆర్‌బీఎస్ లైఫ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లో అందజేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. 30 ఏళ్లకు పై బడి సంస్థ కోసం పనిచేసిన వారిని చివరికి ఇలా కష్టపెట్టడం సరికాదని, అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కే ప్రకాశ్, మధుసూదన్, ఎండీ పాషా, జీఎస్ నారాయణ, వెంకటేశం పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.. మంగళవారం ఆసిఫాబాద్ మండలం అడ గ్రామ పంచాయతీ పరిధిలోని వాడి గూడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిధిలోని విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం తయారు చేసే గది శుభ్రంగా ఉంచాలని, వంట తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి ఉదయ్ బాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** నిర్మల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల బాధితులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 124 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించి ఆపదలో ఉన్నవారికి ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ చెక్కులను మంజూరు చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాందేడపు చిన్ను పార్టీ కార్యకర్తలు నాయకులు, తదితరులు తపాల్గొన్నారు.

## నేడు బైంసాలో పోలీసుల ప్రజావాణి



**ముథోల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** భైంసా పట్టణంలోని పోలీస్ శాఖ కార్యాలయంలో బుధవారం పోలీసుల ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సేకరించి వాటిని పరిష్కరించేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసు కుంటుందని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## 15న రక్తదాన శిబిరం



**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)** అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేయాలనుకునే అటవీశాఖ సిబ్బందితో పాటు ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని, రక్తదానం చేయడం ఇతరులకు ప్రాణదానం చేయడం లాంటిదని పేర్కొన్నారు. వివరాల కోసం 9440810099, 8019810398, 9110787432, 9494027575, 8639749842 నెంబర్లను సంప్రదించాలని, ఎక్కువ మొత్తంలో రక్తదాతలు హాజరు కావాలని కోరారు.

# MOVIE TIME

బుధవారం | 13 ఆగస్టు | 2025

## నెట్టింట 'చిట్టి' హాట్ షో..

'జాతిరత్నాలు' బ్యూటీ స్టన్నింగ్ ఫరియా అబ్దుల్లా స్టన్నింగ్ ఫొటో షూట్ తో నెట్టింట రచ్చ చేస్తోంది. వైట్ మినీ స్కర్ట్ క్లీవేజ్ షో చేస్తూ సోషల్ మీడియాను హీటెక్కించింది ఈ ముద్దుగుమ్మ. వైట్ డ్రెస్ ఫరియా ఫోజులు కుర్రాళ్ళ హార్ట్ బీట్ పెంచుతున్నాయి. ఈ పిక్స్ షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. హైదరాబాద్ లో పుట్టి పెరిగిన ఈ బ్యూటీ తన నటన, గ్లామర్ తో ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంది. 'జాతిరత్నాలు' సినిమాలో "చిట్టి" పాత్రతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. చిట్టి పాత్రలో ఫరియా అమాయకమైన నటన, కామెడీ ఆమెకు యూత్ లో మంచి ఫాలోయింగ్ తెచ్చింది. 'జాతిరత్నాలు' హిట్ తర్వాత పలు సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. స్టార్ హీరోల సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ కూడా మెరిసింది ఈ ముద్దుగుమ్మ. సినిమాల్లోకి రాకముందు ఆమె మాస్ కమ్యూనికేషన్ చదివారు. చదువుతో పాటు తన కళా నైపుణ్యాలను కూడా మెరుగుపరుచుకుంటూ వెళ్లారు. 'జాతిరత్నాలు' తర్వాత ఆమె 'లైక్, షేర్ & సబ్‌స్క్రైబ్', 'రావణాసుర' వంటి సినిమాల్లో నటించారు. అలాగే 'మత్తు వదలరా 2', 'ఆ ఒక్కటి అడక్కు' వంటి సినిమాల్లో కూడా కనిపించి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. ప్రస్తుతం ఆమె మరికొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.



## విజయ్, రష్మికకు అరుదైన గౌరవం..

అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగే 43వ వార్షిక ఇండియా డే పరేడ్ వేడుక(43rd India Day Parade New York) ల్లో ప్రముఖ టాలీవుడ్ నటులు విజయ్ దేవరకొండ(Vijay Devarakonda), రష్మిక(actress-rashmika-mandanna) సందడి చేయనున్నారు. ఈ పరేడ్ కి కో-గ్రాండ్ మార్షల్‌లుగా వ్యవహరించనున్నారు. ఆగస్టు 17న న్యూ యార్క్ మాడిసన్ అవెన్యూ వేదికగా "సర్వే భవంతు సుఖినః" అనే థీమ్ తో ఈ వేడుకలు నిర్వహించనున్నారు. శాంతి, సౌభ్రాతృత్వాన్ని కోరుతూ ఈ థీమ్‌ను ఎంచుకున్నట్లు ఎఫ్ఐఏ (ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్) అధ్యక్షుడు సౌరిన్ పారిఖ్ తెలిపారు. విదేశాల్లో భారత్ ప్రతిష్టను పెంచే కృషిగా ఈ పరేడ్ వేడుకలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భారత కాన్సుల్ జనరల్ బినయ ఎస్. ప్రధాన్ మాట్లాడుతూ.. "అరవ శతాబ్దం నుంచి ఎఫ్ఐఏ అమెరికాలో భారత్ ప్రతిష్ఠను పెంచేందుకు కృషి చేస్తోంది. 1981లో ఒక చిన్న పరేడ్‌గా మొదలైన ఈ కార్యక్రమం ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఇండియా డే వేడుకగా పేరుగాంచింది" అని ఆనందం వ్యక్తం చేశారు. 1970లో స్థాపించబడిన ఎఫ్ఐఏ, భారతీయ సంస్కృతిని ప్రోత్సహిస్తూ, అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది. ఎఫ్ఐఏ ఈ ఏడాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అనేక కార్యక్రమాలను రూపొందించారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఆరు భాషల్లో (హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్) ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని పంపారు.





## జాన్వీ 'పరం సుందరి' ట్రైలర్ వచ్చేసింది..

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అటు నార్త్ లో, ఇటు సౌత్ లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ప్రస్తుతం హిందీలో ఈ ముద్దుగుమ్మ నటించిన లేటెస్ట్ మూవీ 'పరం సుందరి'. ఈ చిత్రం ఆగస్టు 29న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో భాగంగా మూవీ ట్రైలర్ విడుదల చేసింది చిత్రబృందం. ప్రేమ, సెంటిమెంట్, కామెడీ అన్నీ కలగలిపి ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఇందులో జాన్వీ 'సుందరి' అనే ఓ మధ్య తరగతి అమ్మాయిగా కనిపించబోతుంది. అందంగా ఉండడం ఒక వరంలా భావించే ఆమెకు.. అదే అందం జీవితంలో అనేక సమస్యలకు ఎలా కారణమైంది అనే అంశం ఆసక్తికరంగా అనిపించింది. ట్రైలర్ లో జాన్వీ కాస్ట్యూమ్స్, లొకేషన్స్, విజువల్స్, నేపథ్య సంగీతం చాలా బాగున్నాయి. సుందరి పాత్రలో జాన్వీ నటన, అమాయకత్వం, భావోద్వేగాలు ఆకట్టుకున్నాయి. జాన్వీ గత సినిమాలకంటే ఈ సినిమాలోని ఆమె పాత్ర, కథాంశం బిన్నంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఇక ఇందులో హీరోగా, సుందరి ప్రేమికుడిగా సిద్దార్థ్ మల్హోత్రా నటించాడు. మొత్తానికి 'పరం సుందరి'ట్రైలర్.. జాన్వీ అందం, దానివల్ల ఆమెకు ఎదురయ్యే సంఘటనలు, ప్రేమ సెటిమెంట్ తో అలరించింది. ట్రైలర్ చివరిలో జాన్వీ.. తమిళ్ కి రజినీ, కన్నడ కి యష్, ఆంధ్రలో అల్లు అర్జున్ అంటూ చెప్పిన ఓ డైలాగ్ ఫ్యాన్స్ లో జోష్ నింపింది. జాన్వీ, సిద్దార్థ్ తో పాటు ఇతర నటీనటులు కూడా తమ నటనతో అలరించారు. సోషల్ మీడియాలో కూడా ఈ ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. విడుదలైన క్షణాల్లోనే లక్షల్లో వ్యూస్ సాధించింది. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రెంజీ పనికర్, సిద్దార్ధ శంకర్, మంజోత్ సింగ్, సంజయ్ కపూర్, ఇనాయత్ వర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మడ్డాక్ ఫిల్మ్స్ బ్యానర్ పై దినేష్ విజన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ట్రైలర్ చూసిన ప్రేక్షకులంతా ఇది ఒక విభిన్నమైన కథ అని, కొత్తదనం కోరుకునేవారికి తప్పకుండా నచ్చుతుందని అభిప్రాయపడుతున్నారు. మరి 'పరం సుందరి' సినిమా విడుదలైన తర్వాత ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.



## అమెరికాలో 'కూలీ' ఊచకోత!

ప్రస్తుతం సోషల్ మీడియా అంతా సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ' వైబ్స్ తో నిండిపోయింది. మరో రెండు రోజుల్లో ఈమూవీ థియేటర్స్ లో విడుదల కానుండడంతో ఎక్కడ చూసిన దీని గురించే చర్చ! విడుదలకు ముందే సోషల్ మీడియాను ఊపేస్తోంది. తలైవా అభిమానుల్లో పండగ వాతావరణం నెలకొంది. భారీ కటౌట్లు, ఫ్యాన్ మేడ్ ప్రమోషన్స్ తో ఫుల్ హడావిడి చేస్తున్నారు. ఇప్పటికే ఇండియాలో, ఓవర్ సీస్ లో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ మొదలవగా దుమ్ముదులుపుతోంది. అమెరికా, యూకే వంటి దేశాల్లో టికెట్లు భారీగా అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా నార్త్ అమెరికారిలో ప్రీమియర్ షోల ద్వారా రికార్డు వసూళ్లను రాబట్టింది. ఉత్తర అమెరికాలో ప్రీమియర్ షోస్ ప్రీ-సేల్స్‌లో \$2 మిలియన్లు (దాదాపు ₹16.5 కోట్లకు) పైగా వసూళ్లు సాధించిన తొలి తమిళ చిత్రంగా రజనీ 'కూలీ' చరిత్ర సృష్టించింది. ఇది రజనీకాంత్ స్టార్‌డమ్, ఆయన క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో నిరూపించింది. ఈ రికార్డుతో 'కూలీ' గతంలో వచ్చిన విజయ్ తళపతి 'లియో' ప్రీమియర్ ప్రీ సేల్ రికార్డును బద్దలు కొట్టింది. 'లియో' సినిమా ప్రీమియర్ ప్రీ-సేల్స్ ద్వారా \$1.8 మిలియన్లు వసూలు చేసింది. ఇప్పుడు 'కూలీ' \$2 మిలియన్ దానిని అధికమించింది. విదేశాల్లో తలైవా సినిమాకు ఈ రేంజ్ లో రెస్పాన్స్ ఉండడం ఇదేం మొదటి సారి కాదు! గతంలో 'కబాలి' కూడా ప్రీమియర్ షోల ద్వారా భారీ వసూళ్లు రాబట్టింది. ఇది మాత్రమే కాదు, తాజాగా చెన్నైలోని 'Uno Aqua Care' అనే సాఫ్ట్వేర్ కంపెనీ 'కూలీ' సినిమా చూసేందుకు తమ ఉద్యోగులకు సెలవు ప్రకటించడం మరింత హైప్ క్రియేట్ చేసింది. ఇది రజనీకాంత్ క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చూపిస్తుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ కూడా చాలా కొత్తగా చేస్తున్నారు. అమెజాన్ డెలివరీ బాక్సులపై సినిమా పోస్టర్లు ముద్రించడం వంటి ఐడియాలు నెటిజన్లను బాగా ఆకట్టుకున్నాయి. రజనీకాంత్ తో పాటు నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర వంటి స్టార్స్ అంతా ఈ సినిమాలో ఉండడం ఫ్యాన్స్ లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. సినిమాలో ఇంటర్వెల్, ఫ్లాష్‌బ్యాక్, క్లైమాక్స్ ఎపిసోడ్‌లు సినిమాకు హైలైట్‌గా హైలైట్ గా నిలవనున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి.



## పాఠశాలను సందర్శించి..
# విద్యార్థులతో కలిసి పాఠాలు విని

**కెరమెరి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి గదిలో గణిత ఉపాధ్యాయుడిన త్రికోణసమితి బోధించాలని ఆదేశించారు. దీంతో ఉపాధ్యాయుడు బోధిస్తున్న తీరును విద్యార్థులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబాట్టారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గదులు పరిపోవడం లేదని, వంట గదిని నిర్మించాలని ఎంఈవో ప్రకాష్ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు. నాణ్యతగా నిర్మించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ప్రకాష్, ప్రత్యేకాధికారి వెంకట్, కార్యదర్శులు సతీష్, గణేశ్ ఉన్నారు.



## నిర్ణీత సమయంలో మూడవ యూనిట్
# ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి

**జైపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

వైద్య సిబ్బంది నిర్ణీత సమయంలో మూడవ యూనిట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి డైరెక్టర్ సత్యనారాయ ణరావు పేర్కొన్నారు. మంగళవారం జైపూర్‌లోని ఎస్టీపీపీలో ఆయన పర్యటించారు. ప్రాణహిత గెస్ట్ హౌజ్‌లో అధికారులతో స మావేశం నిర్వహించారు. ప్లాంట్ పనుల గురించి అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్లాంటును సందర్శించి ప్లాంటు పనితీరును, విద్యుత్ ఉత్పత్తి ఉత్పాదకత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్‌లో మంచి పీఎల్ ఎఫ్ సాధించాలన్నారు. ఇథనాల్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారుల కు సూచించారు. సీఎస్ఆర్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్నపనులను త్వరగా పూ ర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నుంచి ప్లాంట్ ప రిసరాల్లో సీబీఎస్ఈ పాఠశాలను ప్రారంభించేలా ప్రణాళి కలు తయారు చేయాలన్నారు. ప్లాంట్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, హెచ్‌వోడీ విశ్వనాథరాజు, జీఎం శ్రీనివాసులు, అధికారులు నర్సింహారావు, మురళీధర్, మదన్ మోహన్, శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, అజాజుల్లాఖాన్, కిరణ్‌బాబులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

**నార్నూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తాడిహత్నూర్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంగళవారం వైద్యాధికారి డా.జితేందర్ రెడ్డి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, సిబ్బందికి సరైన సమయంలో విధులు నిర్వహించాలని, ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తులసీదాస్, కైలాష్, సింధు, శ్రీలత, అనిత, సంగీత, రత్నాబాయి పాల్గొన్నారు.

# న్యాయవాదుల.. న్యాయపోరాటం

## ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌కు వినతి

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**



న్యాయవాది నరహరిపై దాడి ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ పిలుపుమేర కు మంగళవారం న్యాయవాదులు మూడో రోజు విధులను బహిష్కరించారు. నరహరిపై దాడికి పాల్పడిన వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేసి, న్యాయవాదిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. తఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదికి న్యాయం జరిగే వరకూ పోరా టం చేస్తామని స్పష్టం చేశారు. తమ ఆందోళనను రాష్ట్రవ్యాప్తం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, సిర్పూర్, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు రవీందర్, శ్రీనివాస్, న్యాయవాదులు సురేష్ ,రవీందర్, శైలజ, గణపతి, చంద్రకుమార్, శ్యామ్ కుమార్, కళ్యాణ్, రాజ్ కుమార్, న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షుడు శివ చందు, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్'గృహాలకు మౌలిక వసతులు కల్పించాలి



## లేని పక్షంలో ఆర్డీవో ఆఫీసు ఎదుట ధర్నా చేస్తా
## మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**నిర్మల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయంలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారుల కేటాయించాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్‌కు ఎంపికైన లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభు త్వం అధికారులు ఈనెల 25 లోపల మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇల్లులు కేటాయింపు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తన హయాంలో పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈనెల 25వ తేదీ నుంచి అధికార పార్టీ నేత అయినప్పటికీ ప్రజల కోసం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకు లు ధర్మాజీ రవీందర్ రామలింగం ముడుసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను స్వయం సహాయక
# సంఘాల్లో చేర్పించాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత గల ప్రతీ మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలి కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల వీవోలు, ఏపీవోలు కమ్యూనిటీ సమన్వయకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద అనే వ్యాపారాలు నిర్వహిం చేందుకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. క్యాంటీన్‌లు, పెట్రోల్ బంక్‌ల నిర్వహణ, ఇతర ఎంటర్‌ప్రైజేస్‌ల నిర్వహణకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే కుటుంబానికి మేలు కలుగుతుందని, అర్హత కలిగిన ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించే విధంగా ఏపీఎంలు, సీసీలు కృషి చేయాలన్నారు. సంఘంలో సభ్యులుగా చేరితే కలిగే ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ నెల చివరిలోగా ప్రతి మహిళ సంఘంలో సభ్యులుగా ఉండేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రాజెక్టు మేనేజర్ యాదగిరి, శేషరావు, యశోద, నరేందర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, గౌరవ అధ్యక్షురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**కెరమెరి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కెరమెరి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనలు పాటిస్తూ ఇళ్లను నిర్మించుకోవాలని ఆయన సూచించారు. పనులు వేగంగా ముగిసేలా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు.



# ఏసీబి దాడిలో పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్



**మంచిర్యాల, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) ఇన్‌చార్జి జూనియర్ అసిస్టెంట్ గడియారం శ్రీనివాసులు లంచం తీసుకుంటూ అవి నీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు మంగళవారం పట్టుబడ్డాడు. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... చెన్నూరు మండలం అంగరాజు పల్లి పిహెచ్ సిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గడియారం శ్రీనివాసులు కోటపల్లి పీహెచ్‌సీకి ఇంచార్జీ జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఇక్కడే విధులు నిర్వహిస్తున్న ఫిర్యాదుదారుడికి సంబంధించిన రెండు నెలల డీఏ బకాయిల బిల్లులు సిద్ధం చేసి, డీడీవోకు సమర్పించేందుకు గడియారం శ్రీనివాసులు లంచం డిమాండ్ చేయగా అతను ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం నస్పూర్ ప్రాంతంలోని కలెక్టరేట్ కార్యాలయం రోడ్డు వద్ద ఫిర్యాదుదారుడు నుంచి రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం డబ్బును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరీక్షల అనంతరం శ్రీనివాసులును అరెస్ట్ చేసి కరీంనగర్లోని ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు ఆదిలాబాద్ ఏసిబి డి.ఎస్.పి మధు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే, తక్షణమే ఏసీబీ టోల్ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీసీపీ మధు ప్రజలకు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వాట్సాప్ నంబర్ 9440446106, ఫేస్‌బుక్‌లో తెలంగాణ ఏసీబీ, ట్విటర్‌లో తెలంగాణ ఏసీబీ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.



## రైలుకింద పడి యువకుడి మృతి

**తాంసి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

తాంసి మండలంలో రైలు కిందపడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన గుమ్ముల నరేష్ అనే యువకుడు మద్యం మత్తులో మంగళవారం గ్రామ శివారులో రైలుకింద పడి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. అయితే నరేష్ సూసైడ్ చేసుకున్నాడా, లేదా ప్రమాదవశాత్తు ఈ ప్రమాదం జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. కాగా విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి కేసు దర్యాప్తు చేపడుతున్నారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని రాజ్‌కుమార్ లాడ్జిలో రెబ్బెన మండలానికి చెందిన నరేష్(40) మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఒంటరితనాన్ని భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.

## పోలీసుల తనిఖీల్లో గంజాయి పట్టివేత

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తరలిస్తున్న గంజాయి మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం... ఆసిఫాబాద్ పట్టణంలోని పంజాబీ దాబా వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న భైరగాంకు చెందిన గన్నా శ్రావణ్ కుమార్, మహారాష్ట్ర రాజురకు చెందిన అరుణ్ రామారావులను తనిఖీ చేశారు. వారి వద్ద 60గ్రాముల గంజాయి 10 ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## పోలీసుల అదుపులో వ్యాపారి

**బోథ్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కనుగుట్ట గ్రామంలో కొంతమంది రైతుల నుంచి పంట కొనుగోలు చేసి దాదాపు రూ.11లక్షల మేర రైతులకు ఇవ్వకుండా పరారీలో ఉన్న బోథకు చెందిన వ్యాపారి రతన్ కుమార్ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు బోథ్ సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ శ్రీసాయి తెలిపారు. వారు మాట్లాడుతూ రైతుల వద్ద కొన్ని సంవత్సరాల క్రితం పంటను కొనుగోలు చేసి వ్యాపారి పరారయ్యాడని ఇటీవల జిల్లా కలెక్టర్ కు పంటను అమ్మిన రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని పట్టుకుని రిమాండ్ చేసినట్లు తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడు దుర్మరణం

**రామకృష్ణాపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి మంచిర్యాల-నాగ్ పూర్ జాతీయ రహదారి బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ ఆలయ సమీపంలో దేవపూర్ కు వెళ్తున్న లారీ రోడ్డు పక్కన ఆగి ఉండగా మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపుకు వెళ్తున్న గుర్తుతెలియని ద్విచక్ర వాహనదారుడు లారీ వెనుక వైపున ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే మంచిర్యాల పట్టణంలోని ఓ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# కాగజ్‌నగర్‌లో 'వందేభారత్'ను నిలపాలి

### దక్షిణ మధ్య రైల్వే జీఎంను కోరిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు



**కాగజ్‌నగర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఎస్.కే శ్రీవాస్తవ కలిసి రైల్వేకు సంబంధించిన పలు ప్రతిపాదనలను సమర్పించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. సికింద్రాబాద్ – నాగపూర్ వందే భారత్ రైలును సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. ఇటీవల కాజీపేటకు వచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లానని అన్నారు. సానుకూలంగా స్పందించిన జీఎం ఈ విషయమై రైల్వే బోర్డుకు సమాచారం ఇచ్చామని, హాల్టింగ్ ఇచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఆధునిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించాలని జీఎంను కోరారు. సానుకూలంగా స్పందించిన జీఎం రూ.19 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రూ.9 కోట్ల అంచనాతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. చింతగూడ, ఈజ్గాం లైన్ క్రాసింగ్‌ను ఎత్తివేసి ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందని, జీఎం స్పందిస్తూ రూ.120 కోట్ల అంచనాతో రైల్వే స్పెషల్ ప్రాజెక్టుగా ఈ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టనున్నామని, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామన్నామని ఆయన తెలిపారు.

## చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్

**మందమర్రి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియాలోని ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో షేర్ చేసిన కేసులో మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లాయిటెడ్ చిల్డ్రన్ (ఎన్సీఎంఈసీ) అందించిన సమాచారం ఆధారంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. దీనిపై స్పందించిన మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేయడంతోపాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్ చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసినా ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదనే భ్రమలో చాలామంది ఉంటున్నారని, కానీ, వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం, కనబడని పచ్చదనం



**నేరడిగొండ, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పచ్చగా మారిన పల్లెలు నేడు మళ్ళీ కాంగ్రెస్ పాలనలో అధ్వానంగా మారుతున్నాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం నేరడిగొండ మండ లంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటి, నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ నేడు పల్లెలలో దోమల బెడదతో ప్రజలు మలేరియా, విషజ్వరాలతో మళ్ళీ మంచానికి పరిమితం అవుతున్నారన్నారు. కేసీఆర్ హయంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు ఉండేవనీ, గ్రామాలు పచ్చదనం పరిశుభ్రతతో కళ కళలాడేవనీ, ఇప్పుడు ఉన్న పరిస్థితి ఎక్కడ చూసినా విష జ్వరాలు, ఎండిపోయిన పల్లె ప్రకృతి వనాలు ముళ్లగున పడ్డ గ్రామ పంచాయతీ పాలనలే కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి

**వేమనపల్లి, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించిన ఆయన రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల పరిష్కరించడంలో వేగం పెంచాలని భూ సమస్యలు ఉన్న దరఖాస్తుదారులకు నోటీసులు అందించి రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం మండలంలోని ప్రాణహిత నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ సంధ్యారాణి, నాయబ్ తహశీల్దార్ సాయికృష్ణ, గిర్దావర్ ఖాలిక్, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతి

**ఆసిఫాబాద్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే కోవ లక్ష్మిని ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ డిపోలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యామని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఎమ్మెల్యే స్పందించారని, ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అధ్యక్షుడు మల్లేశ్, కార్యదర్శి దివాకర్, అమీర్ పాల్గొన్నారు.

# అత్యవసర సేవలు అందేదెప్పుడు?

### పీహెచ్‌సీల అప్‌గ్రేడేషన్ ఎప్పుడో! ఇబ్బందుల్లో 'సరిహద్దు' ప్రజలు

**ముథోల్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న ముథోల్ నియోజకవర్గంలో అత్యవసర వైద్యసేవలు అందించే స్థాయి ఆస్పత్రులు లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో ఒక మున్సిపాలిటీ, ఏడు మండలాలున్నాయి. భైంసాలో ఏరియాస్పత్రి ఉండగా, ముథోల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) ఉంది. ఇక బాసర ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్సీ)ను సీహెచ్సీగా అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అయినప్పటికీ ఇందుకు అనుగుణంగా ఇప్పటివరకు సిబ్బందిని నియమించలేదు.

**మిగతా చోట్ల పీహెచ్‌సీలే..**

తానూరు, కుభీర్, కుంటాల, లోకేశ్వరం మండలాల్లో పీహెచ్‌సీలే ఉండగా ఆయా మండలాల ప్రజ లకు వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. నియోజకవర్గంలో తండాలు అధికంగా ఉన్నాయి. అత్యధికంగా నిరుపేదలు ఉండే ఈ నియోజకవర్గంలో వైద్యం కోసం పక్కనే ఉన్న మ హారాష్ట్రకు వెళ్లాల్సిన పరిస్థితులున్నాయి. తానూరు, ముథోల్, బాసర మండల వాసులు మహారా ష్ట్రలోని ధర్మాబాద్కు, కుభీర్, భైంసా మండలవా సులు నాందేడకు, కుంటాల మండలవాసులు నిర్మల్, లోకేశ్వరం మండల వాసులు నిజామాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. పీహెచ్సీలను సీహెచ్సీలుగా అప్‌గ్రేడ్ చేస్తే ఈ ఇబ్బందులు తప్పనున్నాయి. సీహెచ్‌సీల్లో సూపరింటెండెంట్, ఆర్ఎంవోలతో కూడిన వైద్యబృందం అందుబాటులో ఉండనుండగా అత్యవసర సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇక మిగతా



సిబ్బంది సంఖ్య కూడా పెరగనుండడంతో పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల సేవలు అందే అవకాశముంది.

**భైంసా మున్సిపాలిటీలో ఇలా..**

భైంసా మున్సిపాలిటీలో ఏరియాస్పత్రి ఉంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఈ ఆస్పత్రి బస్టాండు దగ్గరగా ఉంది. నియోజకవర్గంలో ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగినా క్షతగాత్రులు ఇక్కడికే రావాల్సి వస్తోంది. ఆత్మహత్యలకు పాల్పడ్డ పోస్టుమార్టం కోసం మృతదేహాలను ఇక్కడికే తెస్తుంటారు. ఈ ఆస్పత్రి భవనం ఇరుకుగా ఉంది. దీనిని జిల్లా ఆస్పత్రిగా మా ర్చాలనే ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వా నికి వెళ్లాయి. ప్రస్తుతమున్న ఒకే భవనంలో ప్రసూతి విభాగం, అత్యవసర వైద్యసేవలు, టీబీ విభాగం, రక్తనిధి కేంద్రం, రెండు ఆపరేషన్ థియేటర్లున్నాయి. మరో భవనం నిర్మించి ప్రసూతి ఆస్పత్రి, మరో

జనరల్ ఆస్పత్రి ఏర్పాటు చేస్తేనే వైద్యసేవలు సంపూర్ణంగా అందే అవకాశముంది.

**సేవలపై ప్రత్యేక దృష్టి..**

ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వై ద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే భైంసా ఏరియాస్పత్రిలో దాతల సహకారంతో రోగులకు బెడ్లు ఏర్పాటు చేయించారు. డయాలసిస్ సేవలు వినియోగంలోకి తీసుకువచ్చారు. ఇటీవల తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**త్వరలో బాసరలో సేవలు...**

ముథోల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యసేవలు అందుతున్నాయి. లోకేశ్వరం, కుంటాల, తానూరు, కుభీర్ పీహెచ్సీలున్నాయి. అత్యధికంగా భక్తులు వచ్చే బాసర ప్రైమరీ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్గా మారనుంది. ఇప్పటికే ఉత్తర్వులు వచ్చాయి. అనేక మంది భక్తులు వచ్చే బాసరలో ఉత్తమ సేవలు అందించే విషయమై దృష్టిసారిస్తాం.

**– రాజేందర్, జిల్లా వైద్యాధికారి**

# విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి







■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే ప్రభుత్వం బాలశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని బీర్నంది జెడ్పిహెచ్ఎస్‌లో జరిగిన బాలశక్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హెల్త్ ఎంపవర్ మెంట్ లో భాగంగా జిల్లా అధికారులు బాలసక్తి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితినీ ఎప్పటికప్పుడు వైద్యాధికారులు, సిబ్బంది కార్డులో రాస్తా రనీ పేర్కొన్నారు. విద్యార్థులకు ఆర్థిక పరమైన నాలెడ్జ్ కోసం అందరికి ఖాతాలు అందజేయడంతో పాటు ఆర్థిక లావాదేవీల పై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఏలా పరిష్కరించు కోవాలో తెలుస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల పనితీరును, సామాజిక స్పృహ వంటివి ఇప్పటినుంచే కార్యక్రమం ద్వారా విద్యార్థులు తెలుసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, ఖానాపూర్ పాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, ఇంచార్జీ డీఈవో పరమేశ్వర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తాసిల్దార్ సుజాత, ఎంఈఓ సంధ్యారాణి, ఎంపీడీవో రమాకాంత్, గ్రామ నాయకులు బనవత్ రామచందర్, కోవ సుంగు, బలరాం, మనిచరణ్, పెట్టం సత్తన్న, శంకర్ పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. రూ.27 లక్షల 68 వేల రూపాయల వ్యయంతో 245 మంది దివ్యాంగులకు 405 రకాల ఉచిత సహాయ ఉపకరణాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో భాగంగా సత్తెనపల్లి గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 40 మంది లబ్ధిదారులకు వీల్‌చైర్లు, తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఉపకరణాలను సక్రమంగా వాడుకోవాలని, ముఖ్యంగా వీల్‌చైర్ల వినియోగ విధానాన్ని తెలుసుకుని ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, పిఎసిఎస్ చైర్మన్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, స్థానిక దివ్యాంగులు పాల్గొన్నారు.



### భారీ వాహనాల రాకపోకలకు అనుమతి లభించడంతో

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**జన్నారం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కవ్వాల్ టైగర్ జోన్‌లో భారీ వాహనాల రాకపోకలను అనుమతిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేయడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. అనుమతుల కోసం కృషి చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యేను అభినందిస్తూ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎం, మంత్రులతో పాటు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. మండల వాసులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## కడెం ప్రాజెక్టు రెండు గేట్ల ద్వారా నీటి విడుదల

**కడెం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**

కడెం ప్రాజెక్టులోని 2 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 700 అడుగులు కాగా, మంగళవారం రాత్రి 696. 77 అడుగుల నీటిమట్టం ఉందన్నారు. ఎగువ ప్రాంతాల నుండి ప్రాజెక్టులోకి 4, 812 క్యూసెక్కుల నీరు వస్తోంది. దీంతో ఎడమ కాలువకు 604, కుడి కాలువకు 21, మిషన్ భగీరథకు 9, దిగువకు 12, 114మొత్తం12,833 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.





## రేపటి నుండి భారీ వాహనాల రాకపోకలు

### ప్రారంభించనున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, ఆగస్టు 12 (ప్రభాత సమాచారం)**



జన్నారం మండలంలోని తపాలాపూర్ చెక్ పోస్ట్ వద్ద భారీ వాహనాల రాకపోకలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మంచిర్యాల డిఎఫ్ఓ ప్రారంభించనున్నారని జన్నారం అటవీశాఖ అధికారులు తెలిపారు. అభయారణ్యంలో భారీ వాహనాల రాకపోకలకు ప్రభుత్వం అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో గురువారం ఉదయం పది గంటలకు తపాలాపూర్ చెక్ పోస్ట్ వద్ద వారు భారీ వాహనాల రాకపోకలను ప్రారంభించనున్నారని అధికారులు వెల్లడించారు. దీనిపై అధికారులు ఏర్పాట్లు చేశారు.